“మీలోని పేదలు, బలహీనుల (ఆశీర్వాదాలు మరియు దు’ఆల) ద్వారా తప్ప మీకు (అల్లాహ్ యొక్క) సహాయం మరియు జీవనోపాధి లభించిందా?”

ముస్’అబ్ ఇబ్న్ స’అద్ (రదియల్లాహు అన్హు) ఇలా అన్నారు: “ఒకసారి సఅద్ (బిన్ అబీ
వక్కాస్) (రదియల్లాహు అన్హు) తనకంటే తక్కువ హోదా ఉన్నవారి కంటే తాను గొప్పవాడినని భావించారు. దానిపై ప్రవక్త (صلى الله عليه وسلم (ఇలా అన్నారు: “మీలోని పేదలు, బలహీనుల (ఆశీర్వాదాలు మరియు దు’ఆల) ద్వారా తప్ప మీకు (అల్లాహ్ యొక్క) సహాయం మరియు జీవనోపాధి లభించిందా?” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

స’ఆద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రదియల్లాహు అన్హు) తన ధైర్యము, సాహసము, శౌర్యపరాక్రమాలు మొదలైన వాటి కారణంగా తాను బలహీనులకంటే గొప్పవాడిని అనే భావనలో పడిపోయినారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా అన్నారు: “మీలోని బలహీనులు, నిజాయితీతో కూడిన వారి ప్రార్థనలు, వేడుకోళ్ళు, దుఆలు మొదలైవ వాటి ద్వారా తప్ప నీవు విజయన్ని, జీవనోపాధిని పొందినావా?” వారు తరచుగా తమ ప్రార్థనలలో, దుఆలలో, వేడుకోళ్ళలో నిజాయితీగా ఉంటారు, ఎందుకంటే వారి హృదయాలు ఈ ప్రాపంచిక జీవితపు అలంకారాల పట్ల, ఆడంబరాల పట్ల అనుబంధాన్ని కలిగి ఉండవు.

https://www.sunnah.global/hadeeth/te/show/3367